# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 11-02-2016**

ఉమ్మడి భాగస్వామ్యంలో రైల్వే ప్రాజెక్టులు నిర్మించడానికి రైల్వే శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్య గురువారం అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. రైల్వే శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేద ప్రకాశ్, తెలంగాణ ఆర్ అండ్ బి శాఖ ముఖ్య కార్యదర్శి సునిల్ శర్మ గురువారం ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు చేశారు. రైల్వే శాఖ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి కావాలనే ఉద్దేశ్యంతో రైల్వే శాఖ ఇటీవల దేశ వ్యాప్తంగా రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి రైల్వే ప్రాజెక్టులు నిర్మించాలని నిర్ణయించింది. దీని ప్రకారం నిర్దేశిత ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 49 శాతం రైల్వే శాఖ భరిస్తాయి. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా క్రమంలో ఉన్న ప్రాజెక్టులను త్వరిత గతిన చేపట్టడం సాధ్యమవుతుందన్నది రైల్వే శాఖ అభిప్రాయం.

ఉమ్మడి భాగస్వామ్యంలో ప్రాజెక్టులు నిర్మించే ప్రతిపాదనకు దేశంలోని 17 రాష్ట్రాలు ఆమోదముద్ర వేసి, ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై అధ్యయనం చేసి ఉమ్మడి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి శాఖ ముఖ్య కార్యదర్శి సునిల్ శర్మ గురువారం ఢిల్లీకి వెళ్లి ఎంఓయుపై సంతకం చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో ప్రజలకు అవసరమయ్యే రైల్వే ప్రాజెక్టులు త్వరగా నిర్మించడానికి మార్గం సుగమం అవుతుంది.

**సిపిఆర్ఓ టు సిఎం**